క్లుప్తంగా

తెలంగాణ గర్ల్స్ కన్వెన్షన్‌ను జయప్రదం చేయండి


మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

మిర్యాలగూడ: నల్లగొండలో ఈనెల 10, 11న జరిగే తెలంగాణ రాష్ట్ర గర్ల్స్ కన్వెన్షన్‌ను జయప్రదం చేయాలని దామరచర్ల ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి వీరన్ననాయక్ కోరారు. బుధవారం దామరచర్ల మండలంలోని బొత్తలపాలెం ఆదర్శ పాఠశాలలో కన్వెన్షన్ కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు. బాలికలు, మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆరోపించారు. నల్లగొండలో జరిగే ఈ కన్వెన్షన్‌కు రాష్ట్రవ్యాప్తంగా 300 మంది హాజరవుతారని తెలిపారు. కార్యక్రమంలో అజయ్, శివ, రాహుల్, పవన్, ప్రసాద్, చరణ్, అనూష, శృతి, గాయత్రి, సోని, సుస్మిత, కల్పన, బిందు, శ్రీదివ్య, కారుణ్య, హన్సిక తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు


విద్యార్థులకు పరీక్షలు చేస్తున్న వైద్యులు

మిర్యాలగూడ అర్బన్: ఎనిమిక్ ముక్త్ తెలంగాణ లో భాగంగా (రాష్ట్రీయ బాల స్వాస్థ్య) ఆర్‌బీఎస్‌కే ఆధ్వర్యంలో విద్యార్థులకు బుధవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. మిర్యాలగూడ మండలంలోని అవంతీపురం, ప్రభుత్వ బధిర ఆశ్రమ పాఠశాల, పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలల్లో ఆర్‌బీఎస్‌కే ఇన్‌చార్జ్, వైద్యాధికారులు డాక్టర్ నితిన్ ప్రసాద్‌రాయ్, డాక్టర్ మసీహా ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. రక్త హీనత ఉన్న విద్యార్థులను గుర్తించి ఉచితంగా మందులు అందజేశారు. తీవ్రంగా రక్తహీనత ఉన్న వారిని జిల్లా కేంద్ర ఆస్పత్రికి రిఫర్ చేశారు. కార్యక్రమంలో ఏఎన్ఎం విజయశ్రీ, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

అంబులెన్స్ కేటాయించాలని వినతి


వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

దేవరకొండ: డిండి మండలానికి అంబులెన్స్ కేటాయించాలని బుధవారం ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో దేవరకొండ పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బాలునాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎనిమళ్ల నవీన్ మాట్లాడుతూ డిండి మండల కేంద్రంలో అంబులెన్స్ సౌకర్యం లేకపోవడంతో అత్యవసర సమయాల్లో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఏషమోని మల్లేష్, మధుకర్, సైదులు తదితరులున్నారు.

రమాబాయిని స్ఫూర్తిగా తీసుకోవాలి


రమాబాయి చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు

దేవరకొండ: రమాబాయి అంబేడ్కర్‌ను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని ప్రజా సంఘాల నాయకులు కోరారు. బుధవారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రమాబాయి అంబేడ్కర్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా దేవరకొండ పట్టణంలోని బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద రమాబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏకుల రాజారావు, కంబాలపల్లి వెంకటయ్య, చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్, చొల్లేటి భాస్కరాచారి, రాచమళ్ల నాగయ్య, వరికుప్పల శ్రీను, బోయిని చంద్రమౌళి, మేడ సైదులు, పండ్ల గోపి, జగదీష్ తదితరులున్నారు.

కంపచెట్లు తొలగించాలి


వినతిపత్రం అందజేస్తున్న కాలనీ వాసులు

మిర్యాలగూడ టౌన్: మున్సిపాలిటీలోని 6వ వార్డు ఇందిరమ్మ కాలనీలో రోడ్ల వెంట ఉన్న కంపచెట్లు తొలగించాలని కాలనీ వాసులు బుధవారం ఆర్డీఓ చెన్నయ్యకు వినతి పత్రం అందజేశారు. కంపచెట్లతో పాదచారులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో నాగునాయక్, మహేష్, రాజు, బాలు ఉన్నారు.

సర్వీస్ రోడ్డు లేక ప్రమాదాలు


మిర్యాలగూడ పట్టణంలోని నార్కట్‌పల్లి- అద్దంకి బైపాస్ రోడ్డు

- మిర్యాలగూడ బైపాస్‌లో ఏర్పాటు చేయని సర్వీస్ రోడ్డు
- రాంగ్‌రూట్‌లో ప్రయాణిస్తున్న వాహనదారులు

మిర్యాలగూడ అర్బన్: మిర్యాలగూడ పట్టణంలోకి భారీ వాహనాలు రాకుండా ఉండేందుకు బైపాస్ రోడ్డు నిర్మించాలని గతంలో అధికారులు నిర్ణయించారు. ఇందులో భాగంగా పట్టణంలోని నందిపాడు, కృష్ణాకాలనీ, కృష్ణమానస కాలనీ, వాసవీకాలనీ, రవీంద్రనగర్, హనుమాన్‌పేట, ఈదులగూడ మీదుగా వంద ఎకరాలకు పైగా స్థలాన్ని సేకరించారు. బైపాస్ రోడ్డు నిర్మాణం చేసే సమయంలో రోడ్డుకు ఇరువైపులా సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేయకపోవడంతో రోడ్డు వెంట ఉన్న ఆయా కాలనీలకు వెళ్లేందుకు ప్రజలు బైపాస్ రోడ్డుపై రాంగ్‌రూట్‌లో ప్రయాణించాల్సి వస్తోంది. దీంతో వేగంగా వచ్చే వాహనాలు ఢీ కొని ప్రమాదాలు జరుగుతున్నాయి.

పోలీసులు చర్యలు చేపడుతున్నా..

బైపాస్ రోడ్డుపై రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు మిర్యాలగూడ పట్టణంలోని బైపాస్‌రోడ్డుపై 5 బ్లాక్ స్పాట్లను గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టారు. స్పీడ్ బ్రేకర్లు, రబ్బర్ రాడ్లు, ప్రమాద హెచ్చరికల బోర్డు సైతం ఏర్పాటు చేసి నిత్యం గస్తీ తిరుగుతున్నారు. అయినా ప్రమాదాలు ఆగడం లేదు.

సర్వీస్ రోడ్డు నిర్మించాలి



మిర్యాలగూడ పట్టణంలో బైపాస్ రోడ్డు నిర్మాణం చేశారు. రోడ్డు నిర్మించే సమయంలో సర్వీస్ రోడ్డు నిర్మించి ముందస్తు చర్యలు తీసుకోవాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వదిలివేయడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. సర్వీస్ రోడ్డు లేకపోవడంతో సమీప కాలనీల వారు బైపాస్ రోడ్డుపై ప్రయాణించాల్సి వస్తోంది. అధికారులు స్పందించి బైపాస్ రోడ్డు వెంట పట్టణం చివరవరకు సర్వీస్ రోడ్డు నిర్మించాలి.
– ముత్తినేని అప్పారావు, మిర్యాలగూడ

సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేస్తే ప్రమాదాలు తగ్గే అవకాశం..

మిర్యాలగూడ పట్టణంలోని బైపాస్ రోడ్డు వెంట సర్వీస్ రోడ్డు నిర్మాణం చేపడితే రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చని సమీప కాలనీల ప్రజలు పేర్కొంటున్నారు. కొన్ని చోట్ల రోడ్డు వెంట ఏర్పాటు చేసిన వెంచర్ల నిర్వాహకులు, విల్లాల వారు సొంత ఖర్చులతో సర్వీస్ రోడ్డు కొంత మేర ఏర్పాటు చేసుకున్నారు. బైపాస్‌రోడ్డు వెంట ఇరువైపులా సర్వీస్ రోడ్డు నిర్మించాలనే డిమాండ్ ఎప్పటినుంచో ఉన్నా.. ప్రభుత్వం స్పందించడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

కోర్టు పనిదినాల క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వాకిటి శ్రీనివాస్

మిర్యాలగూడ టౌన్: ఆలిండియా లాయర్స్ యూనియన్(ఐలూ) ఆధ్వర్యంలో ముంద్రించిన కోర్టు పనిదినాల క్యాలెండర్‌ను బుధవారం స్థానిక బార్ అసోసియేషన్ భవనంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వాకిటి శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐలూ క్యాలెండర్‌లో కోర్టు పనిదినాలతో పాటు తదితర సమాచారం ఈ క్యాలెండర్‌లో ఉంచడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో గేమ్స్ సెక్రటరీ కొంక వెంకన్న, ఎం. మల్లేష్, మిర్యాలగూడ కోర్టు ఐలూ యూనియన్ అధ్యక్షుడు పూసపాటి పరమేష్, ధీరావత్ రవినాయక్, బహునూతల వేణుగోపాల్‌రావు, నాగేంద్ర, మస్తాన్, రాజశేఖర్, ఎం. రాములు, ఆర్. సైదులు, అనంతుల దుర్గాభవాని, మౌనిక, రాములు, శ్రీనివాస్, పలువురు న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

తూము ఏర్పాటుకు సర్వే


సర్వే చేస్తున్న ఇరిగేషన్ ఏఈ ఫయాజ్

డిండి: మండల పరిధిలోని గోనబోయనపల్లి, ప్రతాప్‌నగర్ గ్రామాల శివారులో ఉన్న వ్యవసాయ పొలాలకు సాగు నీటిని అందించేందుకు ప్రత్యేక తూము ఏర్పాటుకుగాను బుధవారం ఇరిగేషన్ ఏఈ ఫయాజ్ సర్వే చేశారు. ఏనకుంట వద్ద తూము ఏర్పాటు చేయడంతోపాటు కాలువ ద్వారా నీటిని నేరుగా వ్యవసాయ పొలాలకు అందించడానికి సర్వే చేసినట్లు ఏఈ తెలిపారు. ఆయన వెంట వర్క్ ఇన్‌స్పెక్టర్ కర్ణాకర్, బద్దెల శ్రీను, మాజీ సర్పంచ్ జర్పుల లక్ష్మీ తిర్పతి, ఆయా గ్రామాల రైతులు తదితరులున్నారు.

పశువుల సంత ప్రారంభం

డిండి: మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన పశువులు, మేకల సంతను బుధవారం ఎంపీపీ మాధవరం సునీత ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ, గ్రామ ప్రత్యేకాధికారి డానియేల్, గ్రామ కార్యదర్శి జంగయ్య, ఎంపీటీసీలు ఏటి.రాధిక, బూషిపాక వెంకటయ్య నాయకులు మేకల కాశన్న, ఏటి.కృష్ణ, సాయి, లక్ష్మణ్, భీముడు, రాములు, బాలయ్య పాల్గొన్నారు.

అధికారులు జవాబుదారీతనంతో పనిచేయాలి

- ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

దేవరకొండ: అధికారులు జవాబుదారీతనంతో పనిచేయాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. బుధవారం దేవరకొండ పట్టణంలో నియోజకవర్గ పరిధిలోని ఆయా గ్రామాలకు కేటాయించిన ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. తాగునీటి ఇబ్బందులు రాకుండా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన గ్రామాల్లో పర్యటించి మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మినీ అంగన్‌వాడీలను ఇటీవల ప్రధాన అంగన్‌వాడీలుగా అప్‌గ్రేడ్ చేయడంతో టీచర్లకు నియామకపత్రాలు అందజేశారు. సమావేశంలో ఆయా మండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ఎంపీడీఓ, తహసీల్దార్లు తదితరులున్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

కొండమల్లేపల్లి: క్రీడలతో మానసిక ఉల్లాసం చేకూరుతుందని ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. శ్రీసంత్ సేవాలాల్ మహరాజ్ జయంతిని పురస్కరించుకొని బుధవారం కొండమల్లేపల్లి పశువుల సంత సమీపంలోని జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉట్కూరి వేమన్‌రెడ్డి, ఎంపీపీ దూదిపాల రేఖరెడ్డి, నాయకులు ఎంఏ.సిరాజ్‌ఖాన్, వేణుధర్‌రెడ్డి, గంధం సురేష్, కైసర్‌ఖాన్, కోట్ల జగదీశ్ పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి

చింతపల్లి: ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తోందని ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. బుధవారం చింతపల్లి మండల పరిధిలోని రోటిగడ్డతండాలో గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి మాట్లాడారు. దేవరకొండ నియోజకవర్గంలోని మారుమూల ప్రాంతాల్లో మౌలిక సదుపాయల కల్పనకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. నసర్లపల్లి వద్ద నూతనంగా రిక్వెస్ట్ బస్టాప్‌ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అంగిరేకుల నాగభూషణ్, దాసరి రాజు, ముచ్చర్ల యాదగిరి, రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

చింతపల్లి: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని ఎమ్మెల్యే బాలునాయక్, సూర్యాపేట అడిషనల్ ఎస్పీ నాగేశ్వర్‌రావు అన్నారు. బుధవారం చింతపల్లి మండల పరిధిలోని తక్కెళ్లపల్లిలో అంబేడ్కర్ విగ్రహాన్ని వారు ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ కొండూరు భవాని పవన్‌కుమార్, మాజీ సర్పంచ్ ముద్దం సత్తమ్మ, ఎంపీటీసీ పొగాకు శ్రీశైలం, అంగిరేకుల నాగభూషణం, దొంతం సంజీవరెడ్డి, హరినాయక్, రవినాయక్, ముచ్చర్ల యాదగిరి, లింగంపల్లి వెంకటయ్య, నర్సింహారెడ్డి, యేసు, సిద్దు, మహేశ్ పాల్గొన్నారు.

అన్నివర్గాల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం కృషి

మాడుగులపల్లి: అన్నివర్గాల సంక్షేమానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కృషి చేస్తోందని ఆ పార్టీ మండల నాయకుడు సురేందర్‌రెడ్డి అన్నారు. ×గావ్ చలో బస్తీ చలో అభియాన్≈ కార్యక్రమంలో భాగంగా బుధవారం మాడుగులపల్లి మండల కేంద్రంలో బీజేపీ కార్యకర్తలతో కలిసి స్థానికులకు కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు బొమ్మకంటి నర్సింహ, కిసాన్ మోర్చా జిల్లా నాయకుడు గడ్డం వెంకట్‌రెడ్డి, జాన్‌రెడ్డి, జానకిరాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శాఖపురంలో ప్రత్యేక అధికారి పర్యటన


నిడమనూరు మండలం శాఖపురంలో మురుగు కాల్వను పరిశీలిస్తున్న స్పెషల్ ఆఫీసర్

నిడమనూరు: మండలంలోని శాఖపురం గ్రామ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టిన ప్రవీన్ రాజు బుధవారం గ్రామంలో పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఎక్కడి చెత్త అక్కడే ఉండడంతో గ్రామ పంచాయతీ సిబ్బంది ఏం చేస్తున్నట్లు అని గ్రామ కార్యదర్శి కిషన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా గ్రామస్తులు భగీరథ నీరు సరఫరా కావడం లేదని ప్రత్యేకాధికారి దృష్టికి తీసుకువచ్చారు. ఆయన వెంట నాయకులు మాజీ సర్పంచ్ పోలెపల్లి ఏసయ్య, బొజ్జ లాజి, మోసాల శ్రీను, ఆశీర్వాదం, వార్డు మెంబర్ జెరిపోతుల దేవదానం, వెంకటయ్య ఉన్నారు.

గ్రామాల పరిశుభ్రత అందరి బాధ్యత


మిర్యాలగూడ అర్బన్: కాల్వపల్లిలో పారిశుద్ధ్య వారోత్సవాల్లో పాల్గొన్న గ్రామస్తులు


తిరుమలగిరి: గట్టుమీదితండాలో నిర్వహించిన పారిశుద్ధ్య వారోత్సవాల్లో పాల్గొన్న తహసీల్దార్

తిరుమలగిరి(నాగార్జునసాగర్): గ్రామాల పరిశుభ్రత అందరి బాధ్యత అని తహసీల్దార్ యాదగిరి అన్నారు. బుధవారం తిరుమలగిరి మండలంలోని గట్టుమీదితండాలో నిర్వహించిన ప్రత్యేక పారిశుద్ధ్య వారోత్సవాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు.

పరిశుభ్రతతోనే ఆరోగ్యం..

మిర్యాలగూడ అర్బన్: గ్రామాల్లో పరిశుభ్రతతోనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తలకొప్పుల సైదులు అన్నారు. మిర్యాలగూడ మండలంలోని కాల్వపల్లి గ్రామంలో పారిశుద్ధ్య వారోత్సవాలను బుధవారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జంగిలి లింగయ్యయాదవ్, పంచాయతీ కార్యదర్శి లావణ్య, నాగరాజు, సైదమ్మ, మంజుల తదితరులున్నారు.

కొండమల్లేపల్లిలో శానిటేషన్ డ్రైవ్


కొండమల్లేపల్లి: స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహిస్తున్న సిబ్బంది

కొండమల్లేపల్లి: మండల కేంద్రంలో బుధవారం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో స్వచ్ఛత వారోత్సవాల్లో భాగంగా శానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు. ప్రజలకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి వీరబాబు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ దూదిపాల రేఖరెడ్డి, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ వీఈఎస్.రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉట్కూరి వేమన్‌రెడ్డి, కోట్ల సతీష్, లక్ష్మణ్, ప్రవీణ్, రవి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి మండలంలో..


అడవిదేవులపల్లి: జిలకరకుంటతండాలో మాట్లాడుతున్న ఎంపీడీఓ షరీఫ్

అడవిదేవులపల్లి: అడవిదేవులపల్లి మండలంలో బుధవారం పారిశుద్ధ్య వారోత్సవాలు ప్రారంభించారు. బంగారుకుంటతండా, జిలకరకుంటతండా, ముదిమాణిక్యం గ్రామాల్లో ఎంపీడీఓ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్యం, డ్రెయినేజీ, మంచినీటి వ్యవస్థను మెరుగుపరచాలన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పకీరానాయక్, కాంగ్రెస్ నాయకులు అశోక్‌నాయక్, హమ్ము, లచ్చు, సర్దార్, హతిరాం, శివుడు, నాగులు, సేవ, జగదీష్ తదితరులున్నారు.

వాలీబాల్ కిట్లు అందజేత

వేములపల్లి: మండల పరిధిలోని మొల్కపట్నం గ్రామ యువకులకు కాంగ్రెస్ యువ నాయకుడు మేరెడ్డి పృథ్వీకుమార్‌రెడ్డి వాలీబాల్ కిట్లను బుధవారం అందజేశారు. కార్యక్రమంలో భిక్షం, సైదులు, గోపి, శివ, నరేష్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ చైర్మన్‌పై అవిశ్వాసానికి నోటీసు


అవిశ్వాస తీర్మాన పత్రం అందజేస్తున్న పీఏసీఎస్ డైరెక్టర్లు

చందంపేట: తిమ్మాపురం పీఏసీఎస్ చైర్మన్ బాలయ్యపై అవిశ్వాసాన్ని ప్రకటిస్తూ బుధవారం తిమ్మాపురం పీఏసీఎస్‌కు చెందిన 8 మంది డైరెక్టర్లు జిల్లా సహకార సంఘం అధికారి కిరణ్‌కుమార్‌కు అవిశ్వాస తీర్మాన పత్రం అందజేశారు. తిమ్మాపురం పీఏసీఎస్‌లో మొత్తం 13 మంది డైరెక్టర్లు ఉండగా కొండ్రు శ్రీశైలం, గడ్డం వెంకటయ్య, రమావత్ బద్రూ, నోముల లింగమయ్య, నాగిళ్ల బలరాం, సత్తిరెడ్డి చంద్రమౌళి, ఖాజానాయక్‌లు తీర్మాన పత్రంపై సంతకాలు చేశారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేత


ఆర్థికసాయం అందజేస్తున్న ఫొటోగ్రాఫర్స్ యూనియన్ నాయకులు

మిర్యాలగూడ అర్బన్: మిర్యాలగూడలోని నందిపాడు సమీపంలో గత నెల 28న జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆ గ్రామానికి చెందిన ఫొటోగ్రాఫర్ చెరుపల్లి మహేష్, అతడి భార్య జ్యోతి, కూతురు యాషిక మృతిచెందారు. బాధిత కుటుంబానికి ఫొటోగ్రాఫర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం రూ.75వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు.

తెలంగాణ ఉద్యమ కళావేదిక జిల్లా అధ్యక్షుడిగా సైదులు

మాడుగులపల్లి : తెలంగాణ ఉద్యమ కళావేదిక జిల్లా అధ్యక్షుడిగా మాడుగులపల్లి మండలంలోని ఇందుగుల గ్రామానికి చెందిన పందిరి సైదులు నియామకమయ్యారు. ఈ మేరకు వేదిక రాష్ట్ర అధ్యక్షుడు నకిరేకంటి కిరణ్‌కుమార్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. త్వరలో కళావేదిక ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో సభ నిర్వహించనున్నట్లు తెలిపారు.

నేడు బీఆర్ఎస్ సన్నాహక సమావేశం

మిర్యాలగూడ: నల్లగొండలో ఈనెల 13న మాజీ సీఎం కేసీఆర్ భారీ బహిరంగ సభ నేపథ్యంలో గురువారం మిర్యాలగూడ పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో సన్నాహక సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు మట్టపల్లి సైదులుయాదవ్ బుధవారం తెలిపారు. సమావేశానికి మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలు సమర్థవంతంగా నిర్వహించాలి

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి


అంగన్‌వాడీ టీచర్లకు ఆర్డర్ కాపీలు అందజేస్తున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ టౌన్: అంగన్‌వాడీ కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం మిర్యాలగూడలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మిర్యాలగూడ అర్బన్, దామరచర్ల ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని మినీ అంగన్‌వాడీ కేంద్రాలను మెయిన్ అంగన్‌వాడీలుగా అప్‌గ్రేడ్ చేయడంతో టీచర్లకు ఆర్డర్ కాపీలను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా అయ్యే పౌష్టికాహారాన్ని లబ్ధిదారులకు చేరే విధంగా చూడాలన్నారు. మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్టు సీడీపీఓ మమత మాట్లాడుతూ దామరచర్ల ప్రాజెక్టు పరిధిలోని వేములపల్లి మండలంలో 2, మాడుగులపల్లి మండలంలో 4, దామరచర్ల మండలంలో 32, అడవిదేవులపల్లి మండలంలో 7 మినీ అంగన్‌వాడీ టీచర్లను ప్రమోట్ చేస్తూ ఆర్డర్ కాపీలు అందించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో సీడీపీఓ చంద్రకళ, దామరచర్ల ఎంపీపీ నందిని, మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్టు సూపర్‌వైజర్లు రేవతి, మాధవి, సీహెచ్ పద్మ, లీలాకుమారి, రాధిక, ఎండీ నజీమాబేగం, సుశీల, జ్యోతి, జూనియర్ అసిస్టెంట్ రాములు, బ్లాక్ కో ఆర్డినేటర్ కవిత, దామరచర్ల ప్రాజెక్టు సూపర్‌వైజర్లు వాణి, సంధ్యారాణి, విజయ, నాగమణి, జయ నాగమణి, లక్ష్మి తదితరులున్నారు.

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి


మిర్యాలగూడ: మురుగుకాల్వను శుభ్రం చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ: గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతిఒక్కరి బాధ్యత అని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం మిర్యాలగూడ మండలంలోని 46 గ్రామ పంచాయతీల్లో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన స్వయంగా మురుగుకాల్వను శుభ్రం చేసి క్లోరినేషన్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రజలందరు ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశ్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం పారిశుద్ధ్య వారోత్సవాలు నిర్వహిస్తుందని తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు షెడ్యూల్‌ను ఏర్పాటు చేసుకొని గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణను సక్రమంగా నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ చెన్నయ్య, తహసీల్దార్ హరిబాబు, ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో స్వపరిపాలన దినోత్సవం


మిర్యాలగూడ: విద్యార్థులతో ఉపాధ్యాయులు


తిరుమలగిరి: రంగుండ్ల ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులతో ఉపాధ్యాయులు

మిర్యాలగూడ: మిర్యాలగూడ మండలంలోని వెంకటాద్రిపాలెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రజాప్రతినిధులుగా, అధికారులుగా, ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సత్యపాల్, ఉపాధ్యాయులు కొనకంచి వెంకటేశ్వర్లు, శ్రీపాద సైదయ్య, శైలజ, స్వర్ణలత, పుష్పవతి తదితరులున్నారు.

తిరుమలగిరి(నాగార్జునసాగర్): మండలంలోని రంగుండ్ల ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మంత్రులుగా, జిల్లా స్థాయి అధికారులుగా, ఉపాధ్యాయులుగా వ్యవహరించి ప్రతిభ కనబర్చారు. కార్యక్రమంలో ఎంఈఓ తరిరాము, కాంప్లెక్స్ హెచ్ఎం శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు నోవ, సరోజినిదేవి, హేము, విజయలక్ష్మి, యశోద, జానీపాషా, రమాంజిరెడ్డి, రవీందర్ బాబు, నాగమణి, శ్రీలక్ష్మీ, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.


కొండమల్లేపల్లిలో..

కొండమల్లేపల్లి: కొండమల్లేపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం చెరుపల్లి శ్రీనివాస్, ఉపాధ్యాయులు కొర్ర లోక్యనాయక్, సముద్రాల శ్రీనివాసులు, నీరజ, సౌజన్య, జగదీశ్, రమాదేవి, చంద్రయ్య, జనార్దన్‌రెడ్డి, శ్రీపతిరావు, అక్కిరెడ్డి, ఈదయ్య, ఎబినేజర్, ఉమామహేశ్వరి, సూర్య తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనం


ఆత్మీయ సమ్మేళనంలో పూర్వవిద్యార్థులు

డిండి: మండల కేంద్రంలోని ప్రభుత్వ జెడ్పీ ఉన్నత పాఠశాలలో 1997–98 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమంలో దేవేందర్, శ్రీనివాస్‌గౌడ్, జయరాజు, ప్రభాకర్, కృష్ణ, గణేష్, చాంద్‌పాషా, ఐలేష్, వెంకటేష్, సుమతి, స్వప్న, బుజ్జి, రాణి, హాజీరా పాల్గొన్నారు.